జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com


# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..

జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 19-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 222 పేజీలు: 4 వెల : రూ.7



## అక్రమంగా.. కంకర, మట్టి

# తవ్వేస్తున్నారు..



■ పొత్తంగి కేంద్రంగా నయా దందా ■ చెలరేగిపోతున్న అక్రమార్కులు ■ పట్టించుకోని అధికారులు ■ అనధికార లేఅవుట్లగా అనుమానం!

**మందస, జనవరి 18(వార్త):** ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఏమున్నది గర్వకారణం.. నేర్పరితనం ఉన్నవాడే సమర్ధుడన్నదే జగమెరిగిన సత్యం.. అదే మందస మండలంలో కొనసాగుతోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అక్రమాలను ప్రభుత్వం నిలవరిస్తుందని అందరూ భావించారు. కానీ, కొన్ని ప్రాంతాల్లో అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. దీనిపై అధికారులెవ్వరూ నోరు మెదపకపోవడం విశేషం. వివరాలిలా ఉన్నాయి. మందస మండలంలోని బెల్లుపటియా గ్రామానికి చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి సోంపేటలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నాడు. రూ.కోట్లకు పడగలెత్తిన ఈ వ్యాపారి ఈ ప్రాంతంలో భూములు కొనుగోలు చేయడం, అమ్మడం, సుడా అప్రూవల్ లేకుండానే పంట పొలాలను ప్లాట్లుగా మార్చి అమ్మడం చేస్తున్నాడు. ఈ వ్యాపారి ఆయా ప్రాంతాల్లోని బడాబాబులు, రాజకీయనాయకులు, పెద్దలను గుర్తించి.. వారి ద్వారా తన వ్యవహారాలను సక్రమంగా జరుపుకోగలుగుతున్నాడు. వారి బలహీనతలను గుర్తించి ధనం, మద్యం తదితర వాటితో ప్రలోభాలకు గురి చేసి, భారీ ఎత్తున భూముల వ్యాపారాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా పొత్తంగి ప్రాంతంలో పంట పొలాలపై కన్నువేశాడు. ఆయనొక్కడే వ్యాపారం చేస్తే సమస్యలొస్తాయని బాగా ఆలోచించి.. స్థానిక సహకారం తీసుకున్నాడు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో అంటకాగిన ఆయన ప్రస్తుతం అధికార పార్టీ నాయకులను చక్కగా వినియోగించుకుంటున్నాడు. దీంతో అధికారికంగా చేయాల్సిన వ్యవహారాలు అనధికారికంగా జరిగిపోతున్నాయి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ గా మార్చుతున్న భూములకు అనుమతులు ఉన్నాయా.. లేవో అధికారులకే తెలియాలి. ప్రతీ రోజూ కంకర, మట్టి త్రవ్వకాలకు అధికార యంత్రాంగం అనుమతులు ఎలా ఇచ్చారు... అసలు అనుమతులు ఉన్నాయో, లేదో ప్రశ్నార్థంగా మారింది. మొగలాయిపేటలో జరుగుతున్న ఈ భూవ్యవహారంపై స్థానికులు కొంతమంది జిల్లా ఉన్నతాధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా, ఓ మహిళకు చెందిన భూమి వ్యవహారం కేసు కోర్టులో ఉందని, అయినా, తన భూములను రియల్ ఎస్టేట్ గా మార్చుతున్నారని బాధితురాలు ఆరోపిస్తోంది. రియల్ ఎస్టేట్ గా మార్చడానికి అనుమతులపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా.. స్పందించాల్సిన అధికారులు రాతపూర్వక ఫిర్యాదు కావాలని చెప్పడం విశేషం. అధికారుల కళ్లు కప్పి, ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. నిస్సయులు తమకేమి చేయలేరని, ఇష్టానురాజ్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే.. మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు చెబుతున్నారు.

# స్వచ్ఛాంధ్రను సాధిద్దాం

● జిల్లా ప్రజలకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పిలుపు

**శ్రీకాకుళం / నరసన్నపేట, జనవరి 18(వార్త):** స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. శనివారం నరసన్నపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర పేరుతో నిర్వహించిన పారిశుద్ధ్య పనులను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పంచాయతీలలో కూడా పరిశుభ్రత పట్ల కూడా దృష్టి సారించి, ఆరోగ్యకరమైన గ్రామాలను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఈ క్రమంలో అక్కడే జరిగిన స్వచ్ఛ ఆంధ్ర పనుల్లో ఆయన స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తో కలిసి పాల్గొన్నారు. అనంతరం విలేకరుల కాలనీ వద్ద మహిళలకు తడి చెత్త పొడి చెత్త పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన రహదారిలో ఉన్న స్థానిక శాఖ గ్రంధాలయం వెనుక అపారిశుధ్యం నెలకొని ఉండటంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. పల్లిపేట జంక్షన్, ఇందిరా నగర్ కాలనీలో




పారిశుధ్యం పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం అండర్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఈ వ్యవస్థ పట్ల దృష్టి సారించి అభివృద్ధి చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కృషిని ఆయన అభినందించారు. అనంతరం ప్రతిజ్ఞ చేపట్టారు. ఇకపై ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ తదితర శాఖ అధికారులతో పాటు డిపిఓ భారతి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం, పాతపట్నంల్లో..

# భారీ ఉద్యోగ మేళా

■ 21న డీఆర్‌డీఏ, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహణ

■ 350 ఉద్యోగాలకు అవకాశం

శ్రీకాకుళం, జనవరి 18: శ్రీకాకుళం జిల్లాలోని నిరుద్యోగులకు గుడ్‌న్యూస్. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ), సీడాప్ సంయుక్తంగా ఈనెల 21న భారీ ఉద్యోగ మేళాను నిర్వహించనున్నాయి. ఈ మేళాలో అపోలో ఫార్మసీ, అవంతి ఫ్రోజెన్ ఫుడ్, సినర్జిస్ కాస్టింగ్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని 340 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయి. డిఆర్‌డిఏ పథక సంచాలకులు పి. కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, శ్రీకాకుళం గవర్నమెంట్ ఐటిఐ, పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ మేళా నిర్వహించనున్నారు. సినర్జిస్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీ ట్రైనీ టెక్నీషియన్, ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. ఈ పోస్టులకు 18 నుండి 35 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి రూ.1,70,000 జీతం లభిస్తుంది. అపోలో ఫార్మసీ 240 ఫార్మసిస్ట్, ఫార్మా ట్రైనర్ పోస్టులను భర్తీ చేయనుంది. ఫార్మసీ, ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ వరకు చదివిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,500 నుండి రూ.14,000 వరకు జీతం లభిస్తుంది. అవంతి ఫ్రోజెన్ ఫుడ్ కంపెనీ ప్యాకర్స్ పోస్టులకు మహిళా అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. టెన్త్ పాస్ అయిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు గరిష్టంగా రూ.13,500 జీతం లభిస్తుంది.

# 1.2కేజీల బంగారం స్వాధీనం

■ ఇద్దరు నిందితుల అరెస్టు

■ నిందితులపై జిల్లాలో పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 32 కేసుల నమోదు

■ ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి



**శ్రీకాకుళం, జనవరి 18(వార్త):** ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి కేజీ 206 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం ఆయన శ్రీకాకుళంలోని తన కార్యాలయంలో విలేఖరుల ఎదుట నిందితులను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేసులో చీపురుపల్లి మండలం పత్తికాయ వలసకు చెందిన పున్నాన రాంబాబు, శ్రీకాకుళం నగరానికి చెందిన గిడిజాల కోటేశ్వరరావును అరెస్టు చేశామన్నారు. వీరిని విచారించగా ఎచ్చెర్ల, లావేరు, శ్రీకాకుళం వన్‌టౌన్, రూరల్, టూ టౌన్, గార, పొందూరు, పోలాకి, విశాఖపట్నం సిటీ పీఎం పాలెం పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో తాము నేరం చేసినట్లు అంగీకరించారన్నారు. దీంతో వారి నుంచి ఆయా కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేశామన్నారు. ఇళ్లకు తాళాలు వేసి బయట ప్రదేశాలు, ఊర్లకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు సంబంధిత పోలీసులకు సమాచార అందిస్తే నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### ప్రతిభకు ప్రశంస

ఈ కేసును ఛేదించిన జేఆర్ పురం సర్కిల్ సీఐ ఎం.అవతారం, శ్రీకాకుళం టౌన్ సర్కిల్ సీఐ పైడపునాయుడు, ఎచ్చెర్ల ఎస్ఐ వి.సందీప్‌కుమార్, లావేరు ఎస్ఐ జి.లక్ష్మణరావు, జేఆర్ పురం ఎస్ఐ ఎస్.చిరంజీవి, జి.సిగడాం ఎస్ఐ సీహెచ్ మధుసూదనరావు, ఏఎస్ఐ వి.రమణ, హెడ్ కానిస్టేబుళ్లు ఈ.తారకేశ్వరరావు, కేకే సింగ్, పోలీస్ కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావు, కె.దివాకర్, కె.శేఖర్, కె.శ్రీనివాసరావు, సీహెచ్ గణేష్, ఎం.జోగారావు, ఎస్.లక్ష్మణరావు, ఎ.రమణ, డి.సూరిబాబు, టి.గొల్లారావును ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. సమావేశంలో అదనపు ఎస్పీ(క్రైమ్) పి.శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఎస్డీపీవో హెచ్.వివేకానంద పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

మందస, జనవరి 18(వార్త): రాధాకృష్ణాపురం వద్ద గల ఏపీ గురుకులం, మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నవోదయ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. 501 మందికి 468మంది హాజంయ్యారు. 33మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. పరీక్షల నిర్వహణాధికారులుగా జె.రవికుమార్, ఎల్.లక్ష్మి, డిపార్టు మెంట్ అధికారులు ఎల్.సాంబమూర్తి, బాబ్జీ పరీక్షలను పర్యవేక్షించారు. పరీక్ష నిర్వహణ, సదుపాయాలు సంతృప్తిగా ఉన్నాయని మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మణరావు తెలిపారు.



# పరిశుభ్రతలో ఏపీ దేశానికి రోల్ మోడల్ కావాలి




**రాజాం, జనవరి 18(వార్త):** రాజాం నియోజకవర్గ సీనియర్ తెదేపా నాయకులు కోండ్రు జగదీష్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఎంపీడీఓ, మున్సిపల్, ఎంఈవో, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలుపు మొక్కలను తొలగించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి కొండంపేట జంక్షన్ వరకు భారీ ర్యాలీ చేపట్టి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ రాజాం నియోజకవర్గం పరిశుభ్రత లక్ష్యంతో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు.

## - ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, జనవరి 18(వార్త):** పరిశుభ్రతలో ఆంధ్రప్రదేశ్ దేశానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ ఆకాంక్షించారు. కల్లేపల్లిలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రమైన రాష్ట్రాల్లో నెంబర్‌వన్‌గా నిలపాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నెలలో మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారన్నారు. నెలకి ఒకటి చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో ఈ కార్యక్ర మం నిర్వహిస్తామని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధా న్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగ్యస్వా ములు కావాలన్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెల కొల్పడం, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను ఆహ్వానించే రీతిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం, పిల్లలు, భవి ష్యత్తు తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామా లలో పెద్ద ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, చెత్తకుప్పలు, బోరుబావులు, కుంటలు, చెరువులు, కాలువలలోని వ్యర్థ పదార్థాలను తొలగించడంతో పాటు మెగా శుభ్రత డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. అనంతరం స్వచ్ఛందర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం గురుకులంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్య కర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**మందస, జనవరి 18(వార్త):** మందస మండలంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ ఉద్యమంలా సాగింది. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యాంపెయిన్ మోడ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నెలకొకటి చొప్పున 12మాసాలకు 12 థీమ్‌లతో నిర్వహించనున్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ పేరుతో పరిసరాలు పరిశుభ్రత చేపట్టారు. మందసలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమం లో ఎంపీడీఓ పైల సూర్యానారాయణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు జీకేనాయుడు, రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, బమ్మిడి కర్రయ్య, మామిడి తాతారావు, డుంకురు తిరుపతి, రట్టి లింగరాజు, ముదుమంచి నవీన్, తలగాన రాజశేఖర్, తమిరియా భాస్కరరావు,



గార కృష్ణారావు, రాజాన మహేష్, మండల పరిషత్ పరిపాలన అధికారి రుషేశ్వరరావు, వ్యవసాయాధికారి నాగరాజు, ఏపీఓ బి.వి.హరికృష్ణ, ఎంఆర్సీ శ్రీనివాసరావు, మేజర్ పంచాయతీ ఈ.ఓ. బమ్మిడి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**వెలుగు ఆధ్వర్యంలో...**

ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి గ్రామంలో కార్యాలయంలో కూడా ప్రతీ నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని మందస వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు మహిళా సంఘ సభ్యులకు సభ్యులకు తెలిపారు. చిన్నబరంపురం గ్రామంలో చేపట్టిన స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ కిషోర్ తో పాటు వి.వో.ఏ. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**సోంపేట, జనవరి 18(వార్త):** సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛతా దివాస్-స్వచ్ ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మోహనరావు, ఎజిమెసి రజినికుమారి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు రామినాయుడు,ప్రసాద్ స్టాఫ్, వలంటీర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కు ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై అవగాహన ఉంటూ సమాజానికి చైతన్య పరచాలని కోరారు.





**వంగర, జనవరి 18(వార్త):** 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్‌లో భాగంగా శనివారం వంగర గ్రామంలో గల చెత్తా చెదారాన్ని, ఎంపీడీవో కార్యాలయం ఆవరణను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎంపీడీవో లోపింటి త్రినాథరావు, పంచాయతీ విస్తరణాధికారి కె.రామారావు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఈసీ మండల వెలుగు సిబ్బంది, వంగర పంచాయతీ కార్యదర్శి, స్థానిక టీడీపీ నాయకులు మజ్జి గణపతి, వంగర సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పలాస, జనవరి 18(వార్త):** నేటి మొక్కలే భావి తరాలకు చెట్లుగా పెరిగి ఆక్సిజన్ అందిస్తాయని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ స్వప్నికల్ ధనకర్ పుండుకర్ అన్నారు. శనివారం ఆయన లొత్తూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత తోనే మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే రాష్ట్రం, దేశం కూడా బాగుపడుతుందని అన్నారు. ముఖ్యంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో యువతీ, యువకులు భాగస్వాములు కావాలన్నారు. అనంతరం లోత్తూరు ఆశ్రమ పాఠశాల, సచివాలయం, పిడబ్ల్యుపిసి కార్యాలయాలు తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో కె.వసంత్‌కుమార్, మండల ప్రత్యేక అధి కారి చంద్రశేఖర రావు, టిడిపి నాయకులు పి విటల్, సంతోష్ రామినాయుడు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**పలాస, జనవరి 18(వార్త):** మన పరిసరాలు పరిశుభ్ర పరుచుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పలాస ఆర్డీఓ గ్రంధి వెంకటేష్ అన్నారు. ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివా రం పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలలో కమిషనర్ నడిపేన రామారావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి నెల మూడో శనివా రం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం తప్పని సరిగా అన్ని ఆఫీసులు, పబ్లిక్ ప్రాంతాలలో నిర్వహించి, ఇంటింటి నుండి చెత్త సేకరణ, తడి-పొడి చెత్తను వేరుగా సేకరణ చేయడం, చెత్త కుప్పలు లేని పరిశుద్ధమైన వాతావరణం కోసం అందరూ కృషి చేయాలని అవగాహన కల్పించి, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణం లోని వివిధ వార్డ్‌లలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని వార్డ్ సచివాలయాల కార్యదర్శులు, పురపాలక సంఘం, మెప్మా సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.




**శ్రీకాకుళం, జనవరి 18(వార్త):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి భాద్యత అని డి.ఎస్.ఓ సూర్య ప్రకాష్ అన్నారు.ప్రతి నెలలో మూడవ శనివారం రోజున స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక డిఎస్ఓ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని డిఎస్ఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం పై సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ వైపు అడుగులు వేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సూర్యోదయలో 3న సామూహిక అక్షరాభ్యాసం



**మందస, జనవరి 18(వార్త):** మందసలోని అగ్రహారం వీధిలో గల సూర్యోదయ స్కూల్లో ఫిబ్రవరి మూడున సామూహిక అక్షర్యాభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డైరక్టర్ మోణింగి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ పి.లోకేశ్వరరావు చెప్పారు. శ్రీపంచమి సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని చిన్నారులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా పేరు నమోదు చేసుకున్న వారికి ఈ అకడమిక్ సంవత్సరంలో ఫీజు తీసుకోబడదని తెలిపారు. శ్రీపంచమి పర్వదినం కావడంతో ప్రవేశానికి వచ్చే చిన్నారులకు పలక, బలపం, నోటు పుస్తకాలు అందివ్వబడతాయన్నారు. పూజా సామానులు తల్లిదండ్రులు తెచ్చుకోవాలని సూచించారు.

# నర్సింగ్ కాలేజ్‌ని త్వరలోనే పూర్తి చేస్తాం

### -ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జనవరి 18(వార్త):** సింగుపురంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజ్ ను త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలంలోని సింగుపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాలను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. గత ప్రభుత్వంలో బకాయిలు నిలిచిపోవడం వల్లే కాంట్రాక్టర్ పనులను సగంలో నిలుపుదలు చేశారని చెప్పారన్నారు. కాంట్రాక్టర్ తో తాను చర్చించగా రెండున్నర నుంచి మూడు కోట్ల రూపాయల వరకు బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లిస్తే పనులను ప్రారంభిస్తానని కాంట్రాక్టర్ వివరించాడని శంకర్ తెలిపారు. తాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో చర్చించి పనులు మరలా ప్రారంభించేలా కాంట్రాక్టర్‌కు సూచన చేయడం జరిగిందన్నారు. తన నియోజకవర్గంలో ఉన్న ఈ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి తాను బాధ్యత వహిస్తానని తప్పనిసరిగా నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల వేలాదిమంది విద్యార్థుల జీవితాలు అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో మంజూరైన కళాశాల గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా నిర్మాణ దశలోనే నిలిచిపోవడం బాధాకరమన్నారు. నియోజవర్గంలో ఒక్క శాశ్వతమైన పథకం కూడా చేయకపోవడంతో ప్రస్తుతం ఆ పనుల భారం కూటమి ప్రభుత్వంపై పడుతోందని పేర్కొన్నారు. త్వరలోనే స్టేడియం నిర్మాణాన్ని కూడా పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని వివరించారు.

# నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే చర్యలు తప్పవు

### -కలెక్టర్ స్వప్నిల్ దినకర్

**మెళియాపుట్టి, జనవరి 18(వార్త):** గ్రామాలలో జరగనున్న సిమెంట్ రోడ్లు, భవనాలు తదితర పనులలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే సంబంధిత బాధ్యులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం నాడు ఆయన మండలంలోని గోకర్ణపురం సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి గ్రామంలో జరిగిన రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపిస్తే దీనికి సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం చిన్న హంస గ్రామంలోని పల్లెపండగ రహదారిని పరిశీలించారు. పరికరంతో రహదారి మందం, నాణ్యతలను పరిశీలించారు. రహదారి నిర్మాణం గూర్చి ఇంజినీరింగ్ సహాకుడిని ప్రశ్నించారు. అదేవిధంగా గోకర్ణపురం గ్రామసచివాలయాలన్ని సందర్శించి, స్వచ్ఛదివస్ కార్యక్రమం ద్వారా పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. సచివాలయ భవనం వద్దనున్న పొదలు తొలగించాలని తెలియజేస్తూనే, కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో అధికారులను ప్రశ్నించారు. కార్యదర్శి సంతలక్ష్మీపురం పంచాయితీ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారని అధికారులు



కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపిడివో నరసింహప్రసాద్ పండా, తహసిల్దార్ పాపారావు, వివిధ శాఖధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంప్రదాయాన్ని అభివృద్ధి చేస్తా



**శ్రీకాకుళం, జనవరి 18(వార్త):** ప్రపంచంలోనే ఏకైక కూచిపూడి గురుకులంగా ఉన్న సంప్రదాయ గురుకులాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సంప్రదాయ గురుకులాన్ని పరిశీలించి అభివృద్ధి పనులపై డైరెక్టర్ స్వాతి సోమనాథ్ తో చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్పస్ ఫండ్ తో సంప్రదాయ గురుకులన్నీ అభివృద్ధి చేయాలని సూచించినట్టు చెప్పారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడుల సహకారంతో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ సూచనలతో కార్పస్ ఫండ్ ను సేకరిస్తున్నట్టు వివరించారు. ఇప్పటికే గురుకులంలో అభివృద్ధి పనులు ప్రారంభించామని త్వరలోనే పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలతో కూడిన అభివృద్ధి చేపడుతామని వివరించారు. కూచిపూడి తెలుగు వారి నృత్య రూపకమని, పేర్కొన్నారు. పేద, గిరిజన విద్యార్థులను గొప్ప నాట్య కళాకారులుగా తీర్చిదిద్దాలనే కుతూహలంతో స్వాతి సోమనాథ్ ప్రారంభించిన సంప్రదాయ గురుకులం ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ స్వాతి సోమనాథ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యార్థినిలను ఎమ్మెల్యే శంకర్ పరిచయం చేసుకున్నారు. క్రమశిక్షణతో మెలిగి జిల్లా ఖ్యాతిని, కీర్తిని దేశ నలుమూలల చాటాలని వారికి సూచించారు.

## ఎన్టీఆర్ ఘాట్‌లో టీడీపీ నేత సూరిబాబు నివాళి

**శ్రీకాకుళం టౌన్, జనవరి18(వార్త):** హైదరాబాద్‌లోని నందమూరి తారక రామారావు ఘాట్‌లో శ్రీకాకుళం నగరంలోని 31డివిజిన్ ఇంచార్జి, రాష్ట్ర సాధికారిక జంగమ సంఘ డైరెక్టర్ విభూది సూరిబాబు, జిల్లా ఐటీడీపి అధ్యక్షులు ప్రధాన విజయరామ్, టీవీ నటుడు విభూది రాజేష్ చంద్ర నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. తెలుగు కీర్తిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు.









## వాహనదారులు హెల్మెట్లు ధరించాలి

**శ్రీకాకుళం, జనవరి 18(వార్త):** ద్విచక్ర వాహనాలు నడిపే వారంతా విధిగా హెల్మెట్లు ధరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. శనివారం ఉదయం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. జిల్లా కోర్టులో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులకు హెల్మెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, 1వ అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు, 3వ అదనపు జిల్లా జడ్జి సి.హెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, 4వ అదనపు జిల్లా జడ్జి ఎస్ఎం ఫణికుమార్, 6వ అదనపు జిల్లా జడ్జి (సోంపేట) కె.కిషోర్‌బాబు, రాజాం సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కెవిఎల్ హిమబిందు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ యుగంధర్, సీనియర్ సివిల్ జడ్జి(సోంపేట) జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జిలు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు..అండగా ఉంటాం



**శ్రీకాకుళం, జనవరి 18(వార్త):** గార మండలానికి చెందిన ఎన్ని శ్రీనివాస రావు కుటుంబసభ్యులకు అండగా ఉంటానంటూ ఎమ్మెల్యే శంకర్ భరోసా కల్పించారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.92,000 చెక్కును ఎన్ని శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో శ్రీకాకుళం నియోజకవర్గం లోనే అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. చెక్కు అందుకున్న ఎన్ని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైవర్లకు కంటి పరీక్షలు




**సోంపేట, జనవరి 18(వార్త):** సంకల్పం కార్యక్రమంలో భాగంగా సోంపేట కంటి ఆసుపత్రిలో ఆటోలు, ఇతర వాహనాలను నడిపే 15 డ్రైవర్లకు సోంపేట సర్కిల్ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లు, మందులు అందజేశారు. కార్యక్రమంలో సోంపేట సీఐ మంగరాజు, సోంపేట, బారువ ఎస్సైలు లోవరాజు, హరిబాబునాయుడు పాల్గొన్నారు.

## నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

**సంతబొమ్మాళి, జనవరి 18(వార్త):** సంతబొమ్మాళి మండల తాళ్లవలస ఎస్సీ కాలనీలో శనివారం పేకాట శిబిరం పై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ సింహాచలం తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.1090లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు

## డ్రగ్స్ వినియోగం నేరం

**పలాస, జనవరి 18(వార్త):** డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ హెచ్చరించారు, గంజాయి, గుట్కా, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు అమ్మినట్లు తెలిస్తే తాటతీస్తానన్నారు. శనివారం పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో పలు కిరాణా షాపులో, కాశీబుగ్గ బస్టాండ్ వద్ద డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎంజాయ్ రవాణా నిత్యము సాగుతూ పట్టుబడు తున్న దృశ్య తమకున్న ప్రత్యేక సమాచారం మేరకు వాహనాలు, షాపులు డాగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు చేస్తున్నామని అన్నారు. మాదిగ ద్రవ్యాలు రవాణా చేస్తున్న తమ దృష్టికి వస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకమత్యంతోనే గ్రామాలు అభివృద్ధి

**సోంపేట, జనవరి 18(వార్త):** నిత్యం కుమ్ములాటలు, కోట్లాటలతో గ్రామాలు అభివృద్ధి సాధ్యం కావని, ఐక్యమత్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సోంపేట సీఐ మంగరాజు అన్నారు. శనివారం బారువ పోలీస్ స్టేషన్ పరిధి ఎర్రముక్కాం గ్రామంలో సంకల్పం, రోడ్ సేఫ్టీ కార్యక్రమాలుపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఉండాలని, చిన్నచిన్న విభేదాలు మనస్పర్ధలతో సమస్యలు తలెత్తుతాయని, అటువంటి వాటికి యువత దూరంగా ఉండాలని కోరారు. ప్రాణం విలువ తెలుసుకొని కుటుంబాలను గుర్తించి యువకులు వాహనాలు నడపాలని, హెల్మెట్లు ధరించి ప్రయాణం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బారువ ఎస్సై హరిబాబు నాయుడు, సిరిమామిడి సచివాలయం పోలీసు కె హేమలత, పంచాయతీ కార్యదర్శి స్వాతి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**మెళియాపుట్టి, జనవరి 18(వార్త):** యువత అన్ని రంగాల్లో రాణించాలని మాజీ మండలాధ్యక్షుడు బైరిసింగి లక్ష్మీనారాయణ అన్నారు. సంక్రాంతి సందర్భంగా వెంకటాపురం గ్రామంలో అల్లూరి సీతారామరాజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో సవర మర్రిపాడు టీం విన్నర్గా నిలవగా, వారికి మెమొంటోతోపాటు పదివేల రూపాయలు నగదు అందించారు. వెంకటాపురం టీం రన్నర్గా నిలవగా, వారికి ట్రోఫీతో పాటు ఆరు వేల రూపాయలు నగదు అందించారు.కార్యక్రమంలో నాయకులు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**రాజాం, జనవరి 18(వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి సీనియర్ తెదేపా నాయకులు కోండ్రు జగదీష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు రొట్టెలు, పండ్లు అందించారు. కార్యక్రమం లో రాజాం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**పాతపట్నం, జనవరి 18(వార్త):** పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రినందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**మందస, జనవరి 18(వార్త):** నందమూరి తారక రామారావు మహానుభావుడని పలువురు వక్తలు అన్నారు. మందస మండలంలోని బేతాళపురం, హరిపురం-బాలిగాంజంక్షన్, మందసలలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతకాలం చెరిగిపోని చరిత్ర ఆయనదని, తెలుగుజాతి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా తెలియజెప్పిన ఘనకీర్తి రామారావుదేనన్నారు. అధికారంతో అవసరం లేని అభిమానం సొంతమని, తెలుగుప్రజల గుండెల్లో ఆయన రూపం శాశ్వతమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు కొనియాడారు. కార్యక్రమంలోప్రముఖ వ్యాపార వేత్త జికెనాయుడు, తమిరి భాస్కరరావు, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, ముడిముంచి నవీన్ కుమార్, బమ్మిడి కర్రయ్య, ముంజేటి చంద్రశేఖర్, మామిడి తాతారావు, సూరాడ వాసు, కొొట్ర వైకుంఠ రావు, ఏర్పుల జోగారావు, వెంకటరావు, చిత్త కుర్మారావు, మందస మాజీ సర్పంచ్ డుంకురు తిరుపతి, రాజాన మహేశ్, సురాడ మోహనరావు, జుత్తు అప్పలస్వామి, దున్న తిరుపతి, నాగార్జున, ప్రకాష్ పాణిగ్రాహీ, గార కృష్ణారావు, రేగి కృపారావు, జగన్నాథ్బెహేరా, జుత్తు అమ్మినాయుడు, తలగాన రాజశేఖర్, సప్ప శ్రీనివాస్, గొర్ల హరీశ్, సాలిన మాధవరావు, సాలిన జానకిరావు, కె నాగేశ్వరరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.


**పలాస, జనవరి 18 (వార్త):** బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి నందమూరి అని, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావే నని ఏపీ టిపీసీ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. ఈ మేరకు స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ బస్టాండ్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగిన మహానీయుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు. అర్పించారు. సినిమా మరియు రాజకీయ రంగాల్లో ఆయన అందించిన అమూల్యమైన సేవలు, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటించిన పాత్ర మరవలేనిదని అన్నారు.ఆయనశారీరకంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు, సేవలు, మార్గదర్శనం మనతో ఎప్పటికీ కొనసాగుతాయని గుర్తు చేసారు. ఈ కార్యక్రమం లో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు బడ్డ నాగరాజు, మాజీ గ్రంథాలయం చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పీరు కట్ల విఠల్, సప్ప నవీన్, లోడగల కామేష్, గాలి కృష్ణారావు, కంకాల రవిశంకర్ గుప్తా, మల్ల శ్రీనివాసరావు,కె సురేష్, నిరంజన్, తెలుగు తమ్ముళ్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.





**కొత్తూరు,, జనవరి 18(వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కొత్తూరు పంచాయతీ లో యన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు అగతముడి మాధవరావు, మాతల గాంధీ ,హంస సర్పంచ్ ప్రతినిధి మజ్జి వెంకట్రావు ,చోడవరపు రాము ,చోడవరపు వెంకటరమణ, ముగితి కృష్ణారావు ,పాలవలస గోవిందరావు ,ఆశపు గణేష్ ,గుదబండి మహేష్ ,పైల కృష్ణారావు, వైశ్యరాజు నీలకంఠ రాజు, ఉర్లాపు ధాలి, కొత్తపల్లి శ్రీను ,ఆలబిల్లి రవి ,జనసేన కార్యకర్త గోరుశెట్టి నాని ,మదనాపురం పంచాయతీ నుంచి సురవరపు మోహన్ రావు ,వెంకటాపురం గ్రామము నుండి గండికోట వెంకటరావు ,సన్నిబోయిన లక్ష్మణరావు ,ఉమ్మడిశెట్టి వెంకటేష్, బెవర గోవిందరావు మరియు కార్యకర్తలు అభిమానులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.





**వజ్రపుకొత్తూరు, జనవరి 18(వార్త):** పేద ప్రజలు ఆశాజ్యోతి రాష్ట్ర టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ,స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను ప్రతి టిడిపి కార్యకర్త కొనసాగించాలని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సూ రాడ మోహనరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావులు కొనియాడారు. మండలంలో అక్కుపల్లి,బాతు పురం ,వజ్రపుకొత్తూరు గ్రామాల్లోని ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగానిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహాలకు మండలం టిడిపి నాయకులు ,కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలు సిద్ధాంతాలు ప్రతి కార్యకర్త పాటించాలని ,అన్న నందమూరి తారక రామారావు పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమం కార్యక్రమాలు నేటికీ కొనసాగుతున్నాయని అయనఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. అంతేకాకుండా అన్న ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు 35 రూపాయలు పింఛను ఇచ్చారని ,నేడు 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గత పాలకులు నిర్లక్ష్య కారణంగా పేద ప్రజలు అభివృద్ధిలో వెనుకబడిపోయారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు కోనేరు ఆదినారాయణ, కర్ని రమణ ,అరసవెల్లి ఉమామహేశ్వరరావు, గోవిందు పాపారావు, రాపాక శాంతమూర్తి, నెయ్యిల సూర్యనారాయణ, పోతనపల్లి సాంబమూర్తి, బుల్లోజు శశిభూషన్ రావు, దాసరి జేజేరావు, రెళ్ల దానయ్య,కదంబాల వెంకటరమణ, ఆకుల పాపారావు ,బత్తిని మోహనరావు, సూరాడ లోకనాదం ,మోస వరప్రసాద్, సింగుపల్లి బాలకృష్ణ, కుంది దుర్గారావు ,తెప్పల చాణుక్య, అర్జాల ఈశ్వరరావు,కొంచాడ మోహనరావు, మురిపింటి నారాయణ, వంక శాంతారావు పాల్గొన్నారు.



**మెళియాపుట్టి, జనవరి 18 (వార్త):** తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన మహనీయుడు అన్న స్వర్గీయ ఎన్టీ రామారావు అని పలువురు ఆయన్ని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ,స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని మెలియపుట్టి మండల కేంద్రంలో శనివారం నాడు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జోహార్ అన్న ఎన్టీఆర్ నినాదాలతో స్మరించుకుంటూ బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించారని, దేశం పార్టీని స్థాపించి జాతీయస్థాయి రాజకీయాలలో ముఖ్య భూమిక పోషించి విప్లవాత్మకమైన మార్పులకి నాంది పలికారని ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల దేశం పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ తో పాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



**వంగర, జనవరి 18(వార్త):** తెలుగుదేశం పార్టీవ్యవస్థాపక అధ్యక్షులు, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని శనివారం వంగరలో ఘనంగా జరిపారు. ముందుగా ఎన్ టీ ఆర్ చిత్రపటానికి రాజాం నియోజకవర్గ ఎస్సీ సెల్ అద్యక్షులు,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మజ్జి గణపతి, వంగర గ్రామ టీడీపీ అద్యక్షులు బెవర సాయిరాం లు అయన చిత్రపటానికి పూలమాలలు మివేసి నివాళులర్పించారు.అనంతరం ఈ సందర్భంగా ఎన్టీఆర్ మహనీడని,ఆయన ఈ రాష్ట్ర ప్రజానీకానికి చేసిన సేవలను, అభివృద్ధి సంక్షేమ పథకాలను గణపతి వివరించారు.రాష్ట్రం లో పేదప్రజానీకానికి కూడు,గుడ్డగూడు తదితరపథకాలు ప్రవేశ పెట్టిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి ని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి, బొత్స అప్పలనాయుడు, వంగర గ్రామ తెలుగుదేశం పార్టీ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546